Reg. No. 757

అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.

జానపాడు.

సంపుటము 20	1929 సం॥ మార్చి నెల	సంచిక 12

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25 0 0	సహాయులకు	రు 5 0 0
పోషకులకు	రు 10 0 0	చందాదారులకు	3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు, కొండారెడ్డిపల్లె.
౨ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు, జగితాల.
౩ బాక రాజా పరాంకుశరావుదేశాయిగారు. యాడవరం.
౪ రామసింగుగారు- నెల్లుట్లమాపురసంస్థానముల మేనేజరు- నెల్లుట్ల.
౫ శ్రీమద్వెంకట శేషారెడ్డి రామచంద్రారెడ్డి దేశముఖుగార్లు, అల్లాగుగ్గసంస్థానము

పోషకులు.

౧ రాజా వెంకటాద్ర్యప్పారావు, బహదరు జమీందారుగారు-నూజవీడు.
౨ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానెకొండూరు
౩ జాగర్లమూడి కుప్పుస్వామినాయుడుగారు, కారంచేడు
౪ నెల్లుట్ల నరసింహారావుగారు, జనగాం
౫ లింగాల వెంకటరెడ్డి దేశముఖుగారు, కుందవరము
౬ రంగాచార్యులుగారు, ముక్త్యారు, దేశముఖు, మసీదుపల్లె.
౭ చారబుడ్డి గన్నారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల
౮ రామయాంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము.
౯ తంగెడ నరసింహారావుగారు, ౧, మోర్జంపాడు.
౧౦ టి. లక్ష్మణసింగుగారు, జనగాం
౧౧ రాజా మంత్రిప్రగడ వెంకటహనుమంతరావు, రాఘవరావుగార్లు, లింగగిరి.
౧౨ పిశుపాటి వెంకటరాయశర్మగారు, కరవది
౧౩ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విరూపాక్ష పీఠాధిపతులు, కాకినాడ
౧౪ శ్యామసంతుల వెంకటేశ్వరరావుగారు, తహశీల్దారు, పాకాల.
౧౫ కొత్త్యాలి వెంకటేశ్వరరావుగారు, సంగెం
౧౬ లి. గ. రంగారెడ్డి దేశముఖుగారు, గణపురం,
౧౭ రాజా కందుకూరు సూర్యప్రకాశరావు బహద్దరు, జమీందారుగారు-దేవిడి.
౧౮ సాకుంట కిషన్‌రావు దేశముఖ్‌గారు, జరితాల.

సహాయులు

౧ కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట
౨ మెదక్ కిషన్‌రావు దేశముఖుగారు, నల్లపల్లి
౩ బీరకాయల హనుమంతరావు దేశపాండ్యాగారు, రాయగిరి
౪ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి
౫ నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, హాపురం.
౬ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము.
౭ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు బెజవాడ
౮ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల

అభినవ సరస్వతి.

సంపుటము	జానపాదు	సంచిక
౨౦	విభవ సం॥ ఫాల్గునమాసము.	౧౨

1928 సం॥ నవంబరు 7-వ తేదీని శ్రీకాశీక్షేత్రమున నలుపఁబడిన యఖిలభారతవర్షీయ బ్రాహ్మణ మహాసమ్మేళనాగ్రాసనాధిపతులగు

భారతధర్మదివాకర మహారాజాధిరాజ

శ్రీదర్భాంగామహారాజులవారి సంభాషణము.

శ్లో॥ తమీశ్వరాణాం పరమం మహేశ్వరం । తం దేవతానాం పరమంచ దైవతమ్,
పతిం పతీనాం పరమం పరస్తా । ద్విదామ దేవం భువనేశ మీడ్యమ్ ॥

ఈ భరతఖండమున ధర్మస్వరూపులును గౌరవస్వరూపులును నగు ధర్మాచార్యవర్యులారా! పండితపరికాండులారా! నేఁడు మహానుభావులయిన మీయందఱి సమావేశమువలన నీ యఖిలభారతవర్షీయ బ్రాహ్మణమహాసమ్మేళన మెట్టి యుజ్జ్వలరూపమునఁ బ్రకాశించుచున్నదో యెట్టి యపూర్వశోభను నలువయిపులను వికసింపఁజేసి మనయందఱి హృదయములను నానందమగ్నముగఁ జేయుచున్నదో యెటువంటి నిరుపమానమయిన దృశ్యమును మన కన్నులయెదుటఁ బ్రకటించుచున్నదో యావిషయములన్నింటిని జూచుచున్న మా యంతరాత్మ యీసమయమునఁ బ్రసన్నమయి హర్షముతో నిండారి తరంగితమయి తన తరంగములతో నీసభామండపమును ధర్మానందములో ముంచుచు దేశమునందంతట నీ యానందప్రవాహమును వ్యాపింపఁజేయుచు భారతభూమినంతను ధర్మరూపమయిన వర్షముచే సర్వసస్యాఢ్యమగఁ జేయుచున్నది. కనుక నీ యానందము నుత్సాహము మాటలచేఁ బ్రకటనచేయుటకుఁ దగినశక్తి మాయందు లేదు.

మహానుభావులయిన ధర్మాచార్యులును దిగ్గజములవంటి పండితులును వేదమూర్తులయిన బ్రాహ్మణమహాశయులును సహృదయులును నగు మీయందఱును దూరదూర ప్రదేశములనుండి ...

చేయుటవలన నీమహాసభ ధర్మరూపమయిన యాకాశమండలమునఁ దారాగణసహితముగ ననేక పూర్ణచంద్రులుదయించి తమ సుధావర్ణము చేతను నమృతరూపములయిన కిరణములచేతను దిగ్దిగంతరములకు ధర్మజీవనమును గలుగఁజేయుచుఁ బరిపూర్ణముగ వ్యాపించి యున్నదా ? యన్నట్లు విరాజిల్లుచున్నది. ఎవ్వారి నిస్సీమోత్సాహ పరిశ్రమలచేత నీమహాసమ్మేళన మేర్పడి సఫలమైనదో యట్టి ధార్మిక మహాశయుల కందఱకును ముందుగా నానందపారవశ్యమును బొందిన డెందములతో వందఁకొలందిగ ధన్యవాదముల నందించుచున్నాము. పరమపవిత్రమైన యీకాశీక్షేత్రమున నన్నపూర్ణావిశ్వనాథుల పవిత్రాస్థానములో నీమహాసభ కూడుటమతింత గౌరవప్రదమును శుభలక్షణమును. ఆపురాణదంపతుల యాశీర్వాద ప్రభావమువలన ధర్మోత్సాహపూర్ణమైన మన యీపరిశ్రమ సఫలమయి మన మంచికోరిక పరిపూర్ణమగుననియు మే మాసించుచున్నాము.

మహాశయులారా ! పవిత్రమయిన యిటువంటి ప్రతిష్ఠకై మహానుభావులయిన మీరందఱును మమ్ముల నీయఖిలభారతవర్షీయ బ్రాహ్మణమహాసమ్మేళనమున కధ్యక్షులనుగాఁ జేసినందులకై మీయందఱికిని సముచితరీతిని ధన్యవాదములు చేయుటకుఁ దగినశబ్దప్రపంచము మాయొద్దను లేదు. మీరు మమ్ముల నీయధ్యక్షపదమునకుఁ బట్టాభిషేకము చేసి గౌరవించుటకు హేతువు నిర్హేతుకమయిన యనుగ్రహమే కాని మాయోగ్యత కాదు. పరమగౌరవాన్వితమయిన యీపదమునకు సంబంధించిన భారమువహించుటకుఁ దగిన యోగ్యతగాని సామర్థ్యముగాని మాయందు లేకపోయినను మేమీ పదవిని స్వీకరించుటకు నిటువంటి ధార్మిక సేవవిషయమున మీయాజ్ఞను బాలించుట యందఱకును గర్తవ్యమగుటయు నెప్పుడు మీరందఱును మమ్ముల నీసభ కధ్యక్షునిగాఁ జేసినారో యప్పుడు మేమీపదవికి సంబంధించిన బాధ్యతను దగురీతిని నిర్వహింపఁగలుగునట్లు మీయాశీర్వాదముల ద్వారమున మాకు బలమును గలిగింతు రని మాకు విశ్వాసముండుటయు నే కారణము. ఏమందురా ? మీయందఱి సాహా

యొక్కబలము లేకుండ నే మీగొప్పకార్యమును నెఱవేర్చుటలోఁ
గృతార్థులము కాఁజాలము. ఏదేని యొక మహాసేనకు నాయకుఁడైన
వాఁడెట్టి యోగ్యుఁడును జతురుఁడును యుద్ధకుశలుఁడును నయినప్పటి
కిని నెంతవఱకు సమస్తసేనలోని వీరులగు భటులును రథికులును
నతనిసాహాయ్యము విషయమునఁ బూర్ణోత్సాహమును జూపి యుద్య
తులు కారో యంతవఱకును సేనానాయకుఁడు విజయము పొందఁ
జాలఁడుగదా! అదే ప్రకారముగాఁ బ్రస్తుతమయిన యీధర్మయుద్ధ
క్షేత్రములో మనము దిగియున్నాము. ఇందులో మనకుఁ గొన్నిరక
ముల విపక్షులతో యుద్ధముఁ జేయవలసియున్నది. వారు మనధార్మిక
సామాజిక రాజనైతిక వర్ణాశ్రమసంస్కారరూపములైన దుర్గములపైని
ఘోరమైన యాక్రమణము చేయుచున్నారు. పలుతెఱఁగులుగాఁ గూట
నీతిని ఛలబలమును నాశ్రయించి మనయీదుర్గములపైని శస్త్రాస్త్రము
లను బ్రయోగించుచున్నారు. వారియీశస్త్రాస్త్రములు విఫలముకాఁగానే
విషవాయువు ద్వారమున మనసైన్యమునకు వ్యామోహము గలిగించు
టకుఁ బ్రయత్నించుచున్నారు. ఇట్టియవస్థలో మన సేనలోని యోధు
లందఱును లెస్సగా జాగరూకులయి పార్శ్వములను బృష్ఠభాగమును
గేంద్రములను సీమలను బది దిక్కులను రక్షించుకొనుటలోఁ దెలివి
గలిగియుండి వారు ప్రయోగించు విషవాయువు మనదుర్గములలోఁ
బ్రవేశించుట కేవిధముగాను నవకాశము లేకుండఁ గాపాడుకొను
చుండుట పరమావశ్యకమయియున్నది. వాస్తవముగ నాలోచించినచో
మన కెవ్వరిని నాక్రమింప వలయునన్న దురిచ్ఛ లేదు. కాని విపక్షుల
యాక్రమణములనుండి మనలను రక్షించుకొనుటయు వారి నీయాక్ర
మణములోఁ బరాజితులఁ జేయుటయు నావశ్యకమయి యున్నది. ఇందు
లకై మన మందఱము నడుము గట్టుకొని సిద్ధముగ నుండవలెను.
మన సేనలోని వీరు లందఱును దమతమ యస్త్రములను దీక్ష్ణముగాఁ
జేసి యుంచికొని పవిత్రకవచముల ధరించి యీయుద్ధక్షేత్రములను
ననాదికాలనిర్మితము లయిన మనధార్మిక సామాజిక రాజనైతికాది
దుర్గములను రక్షించుటకై సప్రయత్నులై నడుములుగట్టికొని యుండిన

పక్షమునఁదప్పక మనము మన పూర్వపురుషుల సముజ్జ్వల కీర్తి సురక్షితముగాఁ గాపాడుటలోఁ గృతకృత్యులమయి వారి యాశీర్వాదములను బొందఁజాలుదుము.

ఇది మన బ్రాహ్మణసహోదరుల మహాసంమేళనము. మాకును పవిత్రమయిన యిటువంటి బ్రాహ్మణుల గౌరవము లభించినందున విశేషించి బ్రాహ్మణసహోదరుల సన్నిధిలోఁ గొంచెము నివేదించుట యావశ్యకమయి యున్నది. సోదరసంబంధమున మేము తమసన్నిధిలో నివేదించుదాని విషయమున మీరు విచారపూర్వకముగ ధ్యానము నుంచెదరని మే మాశించుచున్నాము. రాజనైతిక సామాజిక ధార్మికాదివిషయములలో మా కిదివఱలోఁ గలిగినయనుభవమును మహానుభావులయిన మీయందఱి సన్నిధిలోను స్పష్టముగఁ బ్రకటించెదము. అసాధారణమయిన ప్రస్తుతసమయమున మనధర్మాచార్యులకును విద్వద్బ్రాహ్మణసంఘమునకును నేది కర్తవ్యమో మన మేప్రకారముగా మనధార్మిక సామాజిక సత్త్వముల రక్షణకయి యుద్యుక్తులమయి యుండవలయునో యేప్రకారముగా విపక్షుల ప్రహారములను విఫలముగఁ జేసి మనప్రాచీనులగౌరవమును దృఢపఱచుటలోఁ గృతకృత్యుల మగుట యుచితమో యాయీవిషయములనుగుఱించి మీసన్నిధిలో మావిచారమును స్పష్టముగఁ బ్రకటించెదము. అట్లు చేసినచో, నేమార్గము మనకు సుగమమో విజయమును బొందుట కేది సాధనమో మనల నాక్రమించుటకై గొప్పనేర్పుతో మనశత్రువులు రచించుచున్న చక్రవ్యూహము సూచీముఖము మొదలగు సర్వ విధములయిన వ్యూహములను మన మెట్లు భేదింపఁగలుగుదుమో యది మీకు విశదము కాఁగలదు.

ప్రియమహాశయులారా ! ఏప్రకారముగాఁ బూర్వకాలమున బ్రాహ్మణజాతి సర్వశ్రేష్ఠ మనియు మాననీయ మనియుఁ దలంపఁబడుచుండెడిదో సర్వవిషయములలోను నగ్రస్థానమును బొందియుండెడిదో యదే ప్రకారముగాఁ బ్రస్తుతము మన యీబ్రాహ్మణజాతి సర్వాధికములయిన యాక్షేపములకు లక్ష్యమగుచున్నది. సర్వాధిక ప్రహారము లీజాతికే తగులుచున్నవి. సంఘసంస్కార రూపమయిన

కోలాహలముచేయు ప్రస్తుత సంఘసంస్కర్తలు తమ లేఖాభాషణ రూపములయిన తీక్ష్ణబాణవర్షమును విశేషించి బ్రాహ్మణ పండితమండలిపైననే వర్షించుచు వారిపైని గఠోరాఘాతములు కలిగించుచు దేశోన్నతి సమాజోన్నతి రాజనైతికోన్నతియునేకాక సర్వవిధములైన యున్నతులకును బాధకులీపండితులే యనియు వీరే యున్నతిమార్గములోఁ గంటకస్వరూపులనియు వీరే దేశము నున్నతిలోనికిఁ దెచ్చుటకుబదు లధోగతివైపున కీడ్చుచున్నారనియుఁ గంటకస్వరూపులయిన యీ బాధకులు మార్గములో నిదివఱలో నాటంకములు చేయకయు నిప్పుడు చేయుచుండుటయు లేకుండ వారియస్తిత్వము లోపించిపోయినపక్షమున నీసంస్కర్తలు దేశము నమాంతమ్ముగా నున్నతశిఖరమున కీడ్చుకొని పోదురనియు నిత్యాది వాక్యములు పలుకుచు సర్వాపరాధములను బ్రాహ్మణపండితుల నెత్తిని బెట్టుచున్నారు. వారియాలోచనలోఁ బ్రాచీనుల యాచారముల ననుసరించుచున్న పండితులేయున్నతిశకటము పోవుదారిలో నడ్డుదగులుచు దానిని బురదలోనికిఁ ద్రొక్కుచు నడువకుండఁ జేయుచున్నారని స్పష్టముగాఁ దేలుచున్నది.

ఒకవైపునుండి నూతనసభ్యతారంగరంజితులయిన మనదేశీయసంస్కర్తృసోదరు లీప్రకారముగాఁ దీవ్రాక్షేపములఁ జేయుచుండఁగా విదేశములో సర్ మైకల్ ఓడ్వాయరు ప్రభృతులగు తీవ్రరాజనైతిక నాయకులు రెండవవయిపునుండి "భారతదేశములో నల్లరికి నుపద్రవములకు మూలము బ్రాహ్మణులే, వీరే బ్రిటీషురాజ్యమును విధ్వంసము చేసి తమరాజ్యమును స్థాపింపఁగోరుచున్నారు. ఇంతవఱకును వీరియదృష్టప్రభావము జనసామాన్యమునందు బయటివారి కగపడనంతదిగానున్నది. కాని రహస్యమయిన తమయీప్రబల ప్రభావముచేత నే మరల నెప్పటియట్లు తమపూర్వాధికారములు వారికిఁ బ్రాప్తించుటకై యీయాంగ్లేయరాజ్యమును మూలోచ్ఛేదము చేయుటకుఁ బ్రయత్నించుచున్నా"రని బ్రాహ్మణులపైననే దోషారోపణములను జేయుచున్నారు. భారతవర్షములో బ్రిటీషురాజ్యమునకు విరుద్ధముగా ఘోరమైన రాజనైతికాందోళనమునకు నాయకులు, శ్రీలోకమాన్యతిలకు

సురేంద్రనాథబెనర్జీ సుబ్రహ్మణ్యయ్యరు పండితమోతీలాలు నెహ్రూ ప్రభృ త్రం, తేజబహదూరు సప్రూ మొదలగు వారందఱును బ్రాహ్మణులే యని వారెఱుఁగుదురు. కాఁబట్టి వారి యాలోచనలో మన దేశము లోని మన సంస్కర్తృసోదరులు బొత్తిగా నెందులకును నుపయోగిం పనిదానినిగాఁ దలంచుచున్న మన యీ బ్రాహ్మణజాతి విదేశము లోని రాజకీయ నాయకుల దృష్టిలో మహా భయంకరముగాను ఘోరమయిన విప్లవమును గలిగించువిషయమున మిక్కిలి గొప్ప వేగ ముతోఁ బనిచేయుచున్నదిగాను వారాలోచించుచున్నారు. ఇటువంటి విచిత్రపరిస్థితిలో రెండు తెగలవారికిని విచిత్రమును బరస్పర విరుద్ధ మును నగు రంగులలో నగపడుచున్న యీ బ్రాహ్మణజాతి కిపుడేమి చేయవలసియున్నదో యట్టిగంభీరవిషయమును గుఱించి మన మాలో చింపవలసియున్నది.

బ్రాహ్మణజాతిపయి నెవ రెటువంటి కఠోరాఘాతములను బ్రయోగించినను బ్రయోగించుదురుగాక. కాని సంపూర్ణదేశహితై షులును భారతమాతకు సుపుత్రులును నగు వారి దృష్టిలో బ్రాహ్మ ణులే యపరిమితమయిన ధన్యసాధువాదములకు భాజనమగుచున్నారు. ఏమన? నిస్స్వార్థమయిన వారి పరిశ్రమవలనను వాత్మ సమర్పణము వలనను నింతవఱకును సంస్కృతభాష యీ దేశములో జీవించియు న్నది. భారతీయజాతు లన్నియుఁ దమ ప్రాచీన మాతృభాషయగు సంస్కృతమునుండి పెడమొగము పెట్టి సాంసారిక సుఖములు నైశ్వర్య ము మొదలగు ప్రలోభనములవలన సంస్కృతభాషను సంపూర్ణము గాఁ బరిత్యజించియుండఁగా నీ బ్రాహ్మణులు నేఁటికిని నొక్కొక్క పూట దొరకి నంతయే భుజించి శీతాతపాదులవలని దుఃఖములకోర్చి పరిశ్రమ చేయుచు మన మాతృభాష నభ్యసించుటలోనే తమ యాయుష్యంతను ముగించి చాల గొప్ప స్వార్థ త్యాగమున కుదా హరణమును జూపించుచున్నారు. మహాత్మ గాంధి లోకమాన్యతిలకు దేశబంధుదాసు అరవిందఘోషు మోతీలాలు నెహ్రూ ప్రభృతుల యపూర్వ స్వార్థత్యాగముకంటెను వీరి స్వార్థత్యాగ మేవిషయమునను

దగ్గునది గాదు. ఏ సంస్కృతభాషను బ్రాహ్మణులు గాక మిగిలిన వర్ణములన్నియు "డెడ్ లాంగ్వేజ్" (మృతభాష) నుగాఁ బిలుచుచున్నారో యా భాషనే మన బ్రాహ్మణ విద్వాంసులును వారి శిష్యులగు వేలకొలఁది బ్రాహ్మణకుమారులును నింతవఱకును జీవింపఁ జేయుచున్నారు. అనుకూలసమయము తటస్థించినచో ముందును జీవింపఁజేయఁగలరు.

ప్రస్తుతపు టాంగ్లేయ విద్యాలయములలో విద్యార్థులు సుమారు పది పదునైదు సంవత్సరములు చదివి ఎమ్, ఏ, ఎమ్, ఎల్ వకీలు, బారిష్టరు, డాక్టరు, యింజనీయరు, పోలీసు ఆఫీసరు, మున్సిఫ్, డిప్టీ జడ్జి, సెషన్సు జడ్జి, హైకోర్టు జడ్జి, ఛీఫ్ జస్టిస్, ఎగ్జెక్యూటీవ్ కౌన్సలర్ మొదలగు గొప్ప పదవులలోఁ బ్రవేశింప నర్హులగుచున్న సమయమున నొక సంస్కృత విద్వాంసుఁడు ౨౦, ౨౫ సంవత్సరములవఱకును ఘోరపరిశ్రమ చేసి సంస్కృత భాషాశాస్త్రముల నధ్యయనము చేసి "గ్రాడ్యుయేట్ల" కంటెనుగూడ హెచ్చుగా సంస్కృత జ్ఞానమును సంపాదించుకొని సాధారణమయిన యొకానొక చిన్న పదవిని బొందుటకైనను ఆశపడఁజాలకున్నాఁడు.

ఏబ్రాహ్మణ కుమారు లీ శాస్త్రాధ్యయన ప్రవృత్తిని వదలి కొని సాంసారిక లాభముల కుపయోగించు వృత్తులలోఁ బ్రవేశించిరో వారు తమ పూర్వపురుషుల తపోబలయుక్తమయినశుద్ధవీర్యముయొక్క ప్రభావమువలన నితరజాతులవారికంటె ముందునకు రాఁగలిగినారు. కలకత్తా, పంజాబు, బొంబాయి, మద్రాసు, అలహాబాదు మొదలగు నన్ని హైకోర్టులలోను నందఱికంటెను మొదటిజడ్జీలు బ్రాహ్మణులే యయి యుండిరి. ఇప్పుడును జాలమంది బ్రాహ్మణులు జడ్జీలుగాను సివిలియను మొదలయిన ప్రధానపదవులయందు నున్నారు. జస్టిస్ పండిత శంభునాథ జస్టిస్ పం. రామనారాయణ జ. సర్ గురుదాస బనర్జీ జ. సర్ ఆశుతోషముకర్జీ (జ. సర్, ఆశుతోషచౌధరీ) జ. సర్. సుబ్రహ్మణ్యయ్యరు చీఫ్ జ. సర్ శేషాద్రి అయ్యరు రాజా సర్. టీ. మాధవరావు సర్ భాండారకరు రాజా మాధోలాల్ రాజా సూరజ

కౌల్ రాజాహరికిషన్‌లాల్ రాజానరేంద్రనాథ పం. మోతీలాలు నెహ్రూ పం. అయోధ్యానాథ డాక్టరు తేజబహదూరుసప్రూ లోకమాన్యతిలకు రాజా దీనానాథ జ. గోకర్‌నాథ మిశ్ర మి. చందావారకర్ డా. సర్. బాలచంద్ర మి. ఘోకలే మొదలయిన యుచ్చపదాధికారులయిన విఖ్యాతభారతీయరత్నములు బ్రాహ్మణకులోత్పన్నులే. వీరిసాటి కితరజాతులవారు రాఁజాలకుండుటయే కాక యూరోపీయులు సయితము వీరికుశాగ్రబుద్ధిముందఱఁ దలలువంచుచున్నారు. నిజముగా నీ సాంసారికోన్నతితోపాటుగా నీమహాశయులయందు బ్రాహ్మణులకు జన్మపుహక్కయిన తపోబలముకూడ నుండినపక్షమున నీయున్నతిలో మఱింత తేజస్సు ప్రాప్తించియుండును. ఎవరు ప్రాచీనదేవవాణిని (సంస్కృతము) జీవింపఁజేసియున్నారో యెవరి దయవలన సాధారణ జనులకు సంస్కృతశాస్త్రముల జ్ఞానము ప్రాప్తించెనో యటువంటి పూజనీయసంస్కృత విద్వాంసులకును బ్రాహ్మణకుమారులకును నత్యంత కృతజ్ఞతాపూర్ణమయిన హృదయముతో మేము లక్షలకొలఁదిగఁ గోట్లకొలఁదిగ ధన్యవాదములు చేయకుండనుండఁజాలము. నిజముగా బ్రాహ్మణకుమారులీప్రకారముగాఁ బ్రశంసనీయమయిన స్వార్థత్యాగము చేయనిపక్షమున సంస్కృతభాషయొక్కయు నాభాషలో వ్రాయఁబడిన శాస్త్రములయొక్కయుఁ బేరుసయితము మన దేశములో నిలిచియుండక పోవునుగదా!

మనప్రాచీనయజ్ఞాది ధార్మిక కర్మకాండముగూడ నీబ్రాహ్మణ మహాపురుషుల దయచేతనే యింతవఱకును జీవించి యున్నది.

ప్రస్తుతము ధర్మశూన్యమైన శిక్షణను గఱచుచున్న మనవారికీధార్మిక కృత్యములయందును నాచారములయందును విశ్వాసముగాని శ్రద్ధగాని లేనేలేదు. కాని యెవరి కింతవఱకునున్నదో వారి మనఃకామన ధార్మికకర్మకాండయందు దక్షులైన యీబ్రాహ్మణుల ద్వారముననే పూర్తికాఁగలుగుచున్నది. ఆబ్రాహ్మణులు కేవలము ధర్మమును రక్షింపవలెనన్న సదుద్దేశముతోనే తమయెల్లసుఖములను స్వార్థమునుద్యజించి పరమ పరిశ్రమచేసి కర్మకాండానుష్ఠాన విధుల నభ్యసించుటలోనే తమ

యాయువును వ్యయపఱచుకొన్నారు. వారే నిజముగా సాంసారికము లయిన యైశ్వర్యములను గలిగించు విద్యల నభ్యసింపఁ బూను కొన్నచో నందఱికంటెను ధనాఢ్యులును వైభవశాలురునునై యుం దురు. బ్రాహ్మణజాతిలో నీయలౌకికమయిన సంతోషము స్వార్థత్యా గము నిరంతరము నుంచునట్లు చేయునుగాక యనియు దేవవాణియగు మనసంస్కృతము మనపవిత్రధర్మగ్రంథములు పరమ విచిత్రమయిన మన కర్మకాండము వివిధములైన మన యాజ్ఞికానుష్ఠాన విధులు మొదలగు వానిని నిరంతరము సాగించునుగాక యనియుఁ బరమా త్ముని సన్నిధిలో సదా ప్రార్థించుచుందుము. ఎన్నిహిందీవార్తా పత్రి కలు ప్రస్తుతకాలమున దేశము హక్కుల విషయమున యుద్ధరంగము లో యుద్ధముచేయుచున్నవో వానిలోఁ జాలవఱకు బ్రాహ్మణకుమారుల చేతనే స్థాపితములును సంచాలితములును సంపాదితములునై యగపడు చున్నవి. ఇవియేగాక చాలవఱకుఁ బ్రఖ్యాతములైన యాంగ్లేయఘూర్జ రమహారాష్ట్రవంగద్రావిడాంధ్రభాషల పత్రికలలోఁగూడ బ్రాహ్మ ణకుమారుల చేతి లేఖినికి సంబంధించిన చమత్కారము స్పష్టముగాఁ గానవచ్చుచున్నది.

ఇట్టి పరిస్థితు లుండినప్పటికిని మన బ్రాహ్మణజాతిదశ యింత శోచనీయ మేలయయినది? పరమోత్కృష్టమైన యీజాతి కర్ణకఠోరము లయిన యిట్టినిందాక్షేపముల కేలగుఱియగుచున్నది? ఈ సంగతి విచా రింపవలసియే యున్నది. మనము మన స్వరూపమును మఱచుటయు నేయే హక్కులు మనవో యేయే క్షేత్రములయందు మన కాధిపత్య మున్నదో వానిని మనము విడుచుటయు నే యిందులకుఁ గారణము. మనలోఁ బరస్పరము ప్రేమభావము నైక్యము నన్యోన్యక్షేమమునుగోరు టయు లేనేలేదు. కనుకనే బ్రాహ్మణులందఱును నప్రతిష్ఠ పాలగుచున్నారు. జనసామాన్యమునకు వారియందున్నవిశ్వాసము తొలఁగిపోవుచున్నది. అన్నిప్రాంతములయందలి బ్రాహ్మణసోదరులందఱిలోను బూర్ణమయిన ప్రేమ యథార్థమయిన భ్రాతృభావము పరస్పరము మాన ప్రతిష్ఠల వృద్ధి విషయమున విచారము నుండి యథార్థమయిన యైకమత్యము

కలిగి యున్నపక్షమున నేయితరజాతులవారును మనపయి నవమాన పూర్వకముగాఁ గనులెత్తి చూడఁజాలరు. కాఁబట్టి యీమహాసమ్మేళన మునకు దేశదేశాంతరములనుండి దయచేసిన బ్రాహ్మణమహాశయులు "మనమందఱము నిజమైన ప్రేమభావమునుంచుకొందము. మనప్రాంత ములకుఁబోయి ప్రతిచోటను బ్రాహ్మణమండలి కుత్తేజనమును సంఘ టనమును గలిగించుటలో దృఢప్రయత్నులమగుదము. ఐకమత్యముతో మనసోదరుల యున్నతివిషయమున వీలయినంతలోఁ బ్రయత్నించుచుం దము" అని ప్రతిజ్ఞపట్టి యిచ్చుటనుండి లేచినపక్షమున నిపుడయినను మనలో మనకైక్యము సహానుభూతి యున్నపిమ్మట మన హక్కులను లాగికొనుట కెవ్వరికిని సామర్థ్యముగాని సాహసముగాని యుండదు.

ప్రస్తుతము మనస్థితియెట్లున్నదో యెఱుఁగుదురా? ప్రతిష్ఠావంతు లైన మన విద్వద్బ్రాహ్మణులు తమకార్యక్షేత్రమును మిక్కిలి సంకుచి తముగాఁ జేసివేసికొన్నారు. బ్రాహ్మణుల యథార్థబలము తపోబలము ముఖ్యధనము సంతోషము ననువిషయమున సందేహము లేదు. కాని యెంతవఱకీరెండును దేశోపకారమునందును జాత్యుపకారమునందును ధర్మగౌరవములరక్షణయందును వినియోగింపఁబడకుండెడినో యంత వఱకును నిజముగ సఫలము కాఁజాలవు. వసిష్ఠమహాముని యెట్టి తప స్వియో యెట్టిస్వభావము సంతోషము శాంతము గలవాఁడో యెవరె ఱుఁగరు? కాని యెపుడు మహాభిమానియు బలోన్మత్తుఁడును నయిన యొకమహారాజు తనసైన్యబలముద్వారమున నన్యాయము చేయుట కుపక్రమించి యాయనధర్మభారముపై నాక్రమణజరుపఁబూనినాఁడో యప్పుడా శాంతమూర్తి వసిష్ఠుఁడు తన బ్రహ్మబలమున కెట్టి యుదా హరణము చూపించినాఁడో యాసంగతి మీ రెఱింగినదే. మహాత్ముఁ డయిన ద్రోణాచార్యునకు సహాధ్యాయియగు ద్రుపదమహారాజు తన పూర్వప్రతిజ్ఞ నవమానించి తన్ను రాజసభలో నవమానింపఁగానే శాంత మూర్తియు నిత్యసంతోషియునగు ద్రోణాచార్యుఁడు నాఁడు తన్నవ మానించినందులకుఁ దగురీతిని ద్రుపదుని మందలించి బ్రాహ్మణావమాన మున కెట్లు ప్రతీకారము చేసియున్నాఁడో యాసంగతియును మీ రెఱింగి

నదేకదా! కార్తవీర్యార్జునుఁడు మొదలైన హైహయవంశీయరాజులు తమ పశుబలమువలన మదాంధులయి మహాత్ముఁడయిన జమదగ్ని నత్యాచారపూర్వకముగా వధించిన సమయమున నేప్రకారముగాఁ బరశురాముఁడు తన బ్రహ్మతేజస్సును బ్రకటించి వారి నున్మూలించి నాఁడో యాసంగతియు నితిహాసవేత్తలగు మీరెఱిఁగియేయున్నారు. వేనుఁడనురాజు ధర్మమార్గమును విడిచి ధార్మికాత్యాచారమునకు దిగి నప్పుడాకాలపు బ్రాహ్మణోత్తములు వాని నేప్రకారముగా సంహరించి పృథుమహారాజును బుట్టించి ధర్మమునురక్షించియున్నారో యది యును మీకెఱుకయే. సారాంశమేమనఁగా బ్రాహ్మణుల కర్తవ్యము కేవలము పూజాపాఠము పురశ్చరణాదులునే కావు. మఱేమన? సమయము తటస్థించినపుడు సర్వక్షేత్రములయందును సర్వకార్యముల యందును సమయానుకూలముగాఁ బరాక్రమము చూపించుటయు.

పూర్వము మన బ్రాహ్మణులు సర్వవిద్యలకును గళాకౌశలమునకును నాచార్యులయియుండెడివారు. యుద్ధవిద్య రాజనీతి వైద్యము చికిత్స స్థాపత్య (ఇంజనీరింగ్) విద్య యంత్రవిద్య, శస్త్రవిద్య వ్యాయామవిద్య కళాకౌశలవిద్య మొదలగువానియన్నింటికిని గురువులు బ్రాహ్మణులే. అందుచేతనే యెల్లక్షేత్రములయందును గార్యములందును నంతటను వారిప్రభావమే గౌరవింపఁబడుచుండెడిది. వారు తమ తపోబలమును సురక్షితముగా నుంచుకొని ప్రతివిద్యయందును సాంసారికములును రాజనైతికములును నగు వ్యవహారములలో నగ్రేసరులుగా నుండెడివారు. వారిగౌరవమునెదుట నందఱును దలలవంచుచుండెడి వారు.

కాని ప్రస్తుతకాలమున మనదశ విచిత్రముగా మాఱిపోవుచున్నది. ఇప్పుడు కనుపడుచుండెడి బ్రాహ్మణులు కేవలము పూజాపాఠములయందును శాస్త్రములలోని సూక్ష్మతత్వముల విచారమునందును లవలీనులును శాస్త్రార్థములయందుఁ బ్రవీణులునునయి శాస్త్రావలోకమునందు మాత్రమే తమ సమయమును గడుపుచున్నారు. అంతేకాని ప్రపంచములో నేమిజరుగుచున్నదో యేప్రకారముగా ధర్మమునకు

హాని జరుగుచున్నదో రాజనైతిక క్షేత్రమునందు మన ధర్మమున కే ప్రకారముగా నవమానము జరుగుచున్నదో యీయా విషయములను గుఱించి వారి కెంతమాత్రమును ధ్యానమే లేకున్నది. కేవలము రాజనైతిక క్షేత్రమునందుఁ జతురులును నున్నత పదవులయందు లబ్ధప్రతిష్ఠులును నగు బ్రాహ్మణ నాయకులున్నారుగాని వారియందు ధర్మభావము లేశమయినను లేకపోవుటయేగాక వారు మన ధార్మిక భావములను జాల నవమానించుచుఁ దుచ్ఛాతితుచ్ఛములుగా నాలోచించు చుండుటయేగాక ఘృణాపూర్వకముగాఁ బదదళితములుగఁ జేయుచు ధర్మముల నపహాసించుటయే తమకు గౌరవముగా నాలోచించు చున్నారు. మన యీ బ్రాహ్మణులు శాసన సభలయందుఁ జేయున్యాయము చేతనే మనధర్మమునకు గొప్పహాని మన యెదుటనే జరుగుచున్నది.

ఇప్పుడు చెప్పిన రెండుతరగతుల బ్రాహ్మణులలోను మొదటి తరగతివారగు విద్వద్బ్రాహ్మణులు చాలవఱకు సంపూర్ణ సాంసారిక కర్మక్షేత్రముల నుండియు జాతీయౌన్నత్య విచారములనుండియు విరమించుచున్నారు. వీనితోఁ దమకేవిధమయిన సంబంధమును లేనేలేదన్నట్లుగా నుండి కేవలము పరలోకము వయిపు ధ్యాన ముంచుచు నీలోకములోని కర్తవ్యము లన్నింటినుండియు విముఖు లగుచున్నారు. వారు మహాభారతయుద్ధప్రారంభమున నుభయసేనలనడుమను విషాదగ్రస్తుఁడయిన యర్జునున కుపదేశించిన శ్రీకృష్ణపరమాత్ముని యుపదేశములను మఱచిపోయినారు. ఆసమయమున నర్జునుని స్థితి యెట్లున్నది? తన సంబంధులే తనవిపక్షులలో నిలిచి యుండుటఁ జూచి యతఁడు యుద్ధరంగమునుండి విముఖుఁడగుటకై సిద్ధపడినాడు. అతఁడు రణములో సన్నద్ధుండగుటకు బదులు భిక్షాన్నమును భుజించుచు జీవనము నిర్వహించుకొనుచుండుటయే కల్యాణకారకమని యంగీకరించినాఁడు. చాలవఱ కిట్టిస్థితియే యిప్పుడు మన విద్వద్బ్రాహ్మణ మహాశయులకుఁ దటస్థించినది. కాని శ్రీకృష్ణభగవానుని వాక్యముల ననుసరించి చూడఁగా నీయజ్ఞానరూపమయిన జ్ఞానాభాసము శ్రేష్ఠపురుషులాచరించినదిగాని స్వర్గము నిచ్చునదిగాని కీర్తిని వృద్ధిచేయునదిగాని కానేకాదు. చెప్ప

టకుమాత్రమేయిది ప్రజ్ఞావంతులవచనములవంటిది. కానియథార్థములో నిట్టివిచారము క్లైబ్యము (నపుంసకత్వమును సూచించునది.) దీని వలన విద్వద్బ్రాహ్మణులకు గొప్ప యపకీర్తి తటస్థించుచున్నది. అది కొన్ని విషయములలో మరణదుఃఖముకంటెను హెచ్చయినది. జనసామాన్యము వీరిని దుచ్ఛులనుగా నాలోచించుచున్నది. భయగ్రస్తులనుచున్నది. శక్తిహీనులని తలంచుచున్నది. ప్రపంచములోని జాతులన్నిటిలోను సర్వోచ్చ జాతియని ప్రసిద్ధికెక్కినమన బ్రాహ్మణజాతి కిట్టిదశ తటస్థించుట కంటెను హెచ్చుదుఃఖకరమైన సంగతి యింకేమి కావలయును ?

ఏ ప్రకారముగా శ్రీకృష్ణభగవానుఁడు మన్నర్జునుని విషాదము తొలఁగించి యతనికిఁ గర్తవ్యములయిన కర్మ ధర్మములందు దృఢునిజేయఁగా వానినవలంబించుటచేతనే యతనికి విజయ మెట్లు లభించినదో యదేప్రకారముగా సాహసము నుత్సాహముకలిగి యథోచితోపదేశ మందును గర్తవ్యపాలనయందును ధర్మపరిపాలన విషయము నందును నడుము కట్టుకొని పనిచేయుట బ్రాహ్మణపండితుల కావశ్యకమైయున్నది.

విద్వాంసులును విషమసంతోషులును నగు మనబ్రాహ్మణ మహాశయులయెదుట మనరాజ శాసనసభల విషయమున మన కర్తవ్యమేమిటియన్న విచారమే వారికి లేకున్నది. ఎవరు మెంబర్లయితే మాకేమి యెవరుకాకుంటే మాకేమి యని ప్రజ్ఞావంతులవలెఁ బలుకుచుందురు. ఇట్టియుపేక్షవలన నెట్టి భయంకరమైన స్థితి తటస్థించుచున్నదో వారెఱుఁగకున్నారు. వారి యుపేక్షకు సంబంధించిన పరిణామము మరణ దుఃఖము కంటెను హెచ్చు దుఃఖము క్రిందికి మాఱుచున్నది. ఏకొన్నిల్లతో సంతుష్టుల మనుకొను మన విద్వద్బ్రాహ్మణు లేవిధమయిన సంబంధము నుంచు కొనుట వ్యర్థము ననుచితము నని యాలోచించుచున్నారో వారిలో నెట్టి మెంబ రెన్నుకోఁబడుచున్నను గొంచెమేనియు లక్ష్యము చేయకున్నారో యాకొన్నిల్లే మన ధర్మవృక్షమును గూఁకటి వ్రేళ్ళతోఁ గూలదీయుచు విద్వ

ద్బ్రాహ్మణులజీవనధనము ప్రాణాధికము నగుమన శాస్త్రీయ ధర్మ
ములను నిర్మూలించుచున్నవి. నిజముగా మనవిద్వాంసులును
ధర్మాచార్యులును ధర్మమును రక్షింపవలయునన్న యుద్దేశముతో
నడుముఁగట్టుకొని కౌన్సిల్ల మెంబర్ల నెన్నుకొనుటలోఁ బూర్తిగాఁ బాల్గొని
యీ ఘోరాందోళనలోఁ దగినంతగాఁ బరిశ్రమచేసి మెంబర్ల నెన్ను
కొను వారిపైని దమప్రభావమును బ్రసరింపఁజేసి యెవరు ధర్మబుద్ధి
గలవారో యెవరు ప్రతిసమయమునను మన ధర్మభావముల సురక్షి
తముగఁ గాపాడఁగలవారో వారినే యెన్నుకొను నట్లు చేసిన పక్షమున
నీకౌన్సిల్ల ద్వారమున మనధర్మభావములపైని మనధార్మిక సంస్కార
ముల మర్యాదను నస్తవ్యస్తముచేయుచు మనకు మరణతుల్యమయిన
కష్టమునుగలిగించుచున్న యిప్పటి ఘోరాఘాతములును బ్రహారములును
వచ్చియుండవు. నిజముగా మనవిద్వద్బ్రాహ్మణులు నడుములుకట్టుకొని
పనిచేసిన నెవరు మనయీరాజనైతికవిషయములలో నౌదాసీన్యము
చూచి సోమరిపోతులనుగను దుచ్ఛులనుగాను మనల నాలోచించు
చున్నారో వారే మనసేనలోఁజేతులుగట్టికొని మనసాహాయ్యము నపే
క్షించుచుఁ బ్రార్థించుచుందురు. ఆయాసంగతులన్నియు మీరే
చూచెదరు.

ఈవిధముగా ఘోరమయిన యాందోళనము చేయుటవలన మన
రాజభక్తిలో నేవిధమైన యభ్యంతరమును గలుగఁజాలదు. మనధార్మి
కాదులయిన సత్త్వములకొఱకు చేయఁబడుచున్న యాందోళనము
రాజభక్తికి విరుద్ధముగాదు. మనము కావలసినంత కోలాహలముచేయ
కుండ మన కేమి ప్రాప్తింపఁగలదు? "నహి సుప్తస్య సింహస్య ప్రవి
శంతి ముఖే మృగాః" అన్నది మన మెఱిఁగినదే కదా! కాఁబట్టి లెండు,
ధర్మయుద్ధముచేయుఁడు, కీర్తిని సంపాదింపుఁడు, ఇదే యీసమయమునఁ
బరమకర్తవ్యము. "భయ వినా హోయ నప్రీతి" అనునది సాధారణ
నియమమయియున్నది. బలమునెదుటనే యందఱును వంగియుందురు.
అంతటను బలమునకే గౌరవముగలదు. నిర్బలునిసంగతి నెవ్వరునడుగనే
యడుగరు. ఆందోళనబల మెవ్వరియం దగపడునో వారియెదుటనే నార

తనముగూడవంగును. ఎవరైతే కేవలశాస్త్రస్వభావమునే యవలంబించి
మానముద్రను ధరించియుందురో వారెంతయోగ్యులును వ్యుత్పన్ను
లును నయినను దొరతనమువారు వారిభావములవైపున నేవిధమయిన
దృష్టిని నుంచుటకు సమర్థులుకారు. ఏమందురా? ఇది ఆందోళన
యుగము. ఘోరమయిన యీయాందోళన బల మెవ్వరికుండునో వారే
రాజనైతిక రణరంగమున జయము పొందఁగలుగుదురు. దొరతనమట్టి
వారియిష్టమునను సరించియే పనిచేయుటకు బాధ్యతగలది యగు
చుండును. ఇది శాంతయుగముకాదు—కర్మయుగము, కాబట్టియౌదా
సీన్యములు విడిచిపెట్టి యీక్షేత్రములో మన ప్రభావము ప్రదర్శిం
చుటయే మనకు ముఖ్యకర్తవ్యము. కనుక నీరాజనైతికధర్మము పాలిం
చువిషయమున నందును విశేషించి యిప్పటియవస్థలోఁ బాల్గొనుట
మనధార్మికమయిన కర్తవ్యము. శాసనసభల యెన్నికలప్పుడు ధార్మిక
భావములుగల సజ్జనుల నందుఁ బ్రవేశింపఁజేయుటయు నాటకవిధ
మయిన ధార్మికానుష్ఠానమే యని యాలోచించి దీనిని బూర్తిచేయు
టలో నేదేనియాజ్ఞికాద్యనుష్ఠానములో నేకాగ్రచిత్తులయి పరిశ్రమ
చేసినట్లే పరిశ్రమచేయుటావశ్యకమనిమనవిచేయుచున్నాము. ఈయను
ష్ఠానము సఫలమయినపిదప శాసనసభలలో మనయధికారము నెల
కొనును. అప్పుడు ధర్మమునకు విరుద్ధమయినదిగాని యాఘాతము గలిగిం
చునదిగాని యగు నేవిధమయిన ప్రస్తావమును రాఁజాలకుండును.
మనధార్మికసదాచారమునకు సంహారకారులగు హారిసింహాగౌడశారదా
మొదలగువారి బిల్లులు మనమీఁదవచ్చిపడుచుండఁదీవ్రముగా వాని
నెదుర్కొనక యలసులమయి శాంతిని దుర్వినియోగము చేయుచు
నధర్మభాజనుల మగుచున్నాము. నిజముగా మనమే మనబల ప్రభావ
మునుబట్టి యాదిలోఁదగిన ప్రయత్నము చేసియుండినను నికఁ జేయఁ
బూనినను మన నిర్ణయింపఁబడిన సజ్జనులే శాసనసభలోఁ బ్రవేశించి
యిచ్చట నిట్టిధార్మికానర్థములు కలుగకుండఁ జేసియుందురు "ఇం
ద్రాయ సప్రణమతే నమతే యో బలీయసే" అను నీభారతము నా
దలి ధార్మికమహావాక్యముపైని మన కెల్లప్పుడును దృష్టి యుండవలె

యనుట యుచితము. మనమింతవఱకును గాఢనిద్రలో లవలీనుల మయియున్నాము. ఇప్పటికయినను మనలను మేలుకొలిపిన భగవంతున కు ధన్యవాదములు చేయవలసియున్నది. ఈయఖిలభారతవర్షీయ బ్రాహ్మణమహాసంమేళనము మనమేల్కొనుటకే యుదాహరణమన వచ్చును. మనము మేల్కొనినందులకు సంపూర్ణ లాభముపొంది మన చేతులనుండి లాగికొనఁబడిన మనప్రాచీనుల సత్వములయందు మరల నధికారము గలవారలమగుటకై శ్రీ విశ్వనాధ భగవానుఁడు తనవీర భద్రాదులతోను గాలభైరవాదులతోను గూడఁకొని మనకుఁదగినంత బలమును దయచేయునుగాక! ఇటుపయినైనను మన విద్వద్బ్రాహ్మణులు లేచి యుత్సాహపూర్వకముగా ధర్మరూపమయిన యీ కురుక్షేత్ర ములోఁ దమ పరాక్రమము చూపించి ధర్మవిజయము పొందెదరుగాక!

సజ్జనులారా! మనశాస్త్రములలో దైవము పురుషకారము ననునీరెంటిమహిమయు విశేషముగా వర్ణింపఁబడియున్నది. ఈరెండును రధమునకు రెండు చక్రములవంటివని యంగీకరింపఁబడినవి. రెంటుకలసి నపుడే మనయున్నతిరూపమయినరధము సరిగానడుచును. దైవమేమో మనయందపారమైన కృపాదృష్టిని బ్రసరింపఁ జేసియున్నాఁడు. మొట్ట మొదట మనలను భూలోకమున "కర్మభూమి" అని ప్రసిద్ధికెక్కిన పవిత్రభారతభూమిలోఁ బుట్టించి పాండిత్యమునుగూడ దయచేసి యిత రులకు దుర్లభమయిన సమ్మానమును మనకు శాస్త్రము మూలమున నిచ్చియున్నాఁడు.

శ్లో. భూతానాం ప్రాణినః శ్రేష్ఠాః ప్రాణినాం బుద్ధిజీవినః,
బుద్ధిమత్సు నరాః శ్రేష్ఠా నరేషు బ్రాహ్మణాఃస్మృతాః,
బ్రాహ్మణేషుచ విద్వాంసో విద్వత్సు కృతబుద్ధయః
కృతబుద్ధిషు కర్తారః కర్తృషు బ్రహ్మవేదినః. మను.౧.౯౬,౯౭
"సద్భిరాచరితం యత్స్యాద్ధార్మికైశ్చ ద్విజాతిభిః,
తద్దేశకులజాతీనా మవిరుద్ధం ప్రకల్పయేత్." మను.౮.౪౬.

కాఁబట్టి దైవము మనయందింతటి దయాదృష్టిచూపి మన కిట్టి యున్నతపదవిని దయచేసినప్పుడు మనము సోమరితనమును వదలి

శక్తిని బ్రయోగించి దైవికసామాజిక ధార్మికాదులగు నెల్లక్షేత్రములందును నున్నతి కలుగఁ జేయువయిపున కగ్రేసరులమై దేశమునకుఁ గల్యాణమును గీర్తిని శాశ్వతముగా నుంచుటకుఁ బ్రయత్నించుటయు నావశ్యకమగుచున్నది.

ఈ ప్రకారముగా మనయాలస్యము నుపేక్షయనెడి మౌనము కారణముగా మనధర్మస్థానములయు ధర్మమఠములయు సంపత్తినిమన నుండి లాగికొనుటకై యిప్పుడాందోళన జరుగుచున్నది. నూతన సభ్యులయిన సంస్కర్తల సంఘమున కాయధికారము సంక్రమించిన యెడల వాని సంపత్తిని గొప్ప గొప్ప విశాల భవనములను స్వాధీనముచేసికొని వానిఁ దమయిచ్ఛానుసారము ననుభవించెదరు. ఈ విషయములలో నౌదాసీన్యము సంతుష్టియు మహాహాని కరములు పాపసదృశములు. అందువలన మనయొక్కయు మన పూర్వులయొక్కయు ధర్మసంపత్తి మనము చూచుచుండగానే దోచుకొన్నట్లుగా నధార్మికులచేతిలోనికిఁ బోవుటయు మనము వారి ముఖములు చూచుచు నూరకుండుటయు వానిరక్షించుట కేవిధమయిన యుపాయమును జేయకుండుటయు సంభవించుచున్నది. కాఁబట్టి యిట్టివిషయములలో మనము బ్రహ్మబలమును బ్రహ్మదండమును నాశ్రయించివానిని గాపాడవలయును. మనకితరుల కుపదేశించుటకు జన్మసిద్ధమయిన యధికారమున్నది, మనలో వందలకొలఁది వేలకొలఁదివక్తలు గ్రామముల వెంటఁదిరిగి పనిచేయవలయును. ఇపుడూరకున్నందువలనఁ బనిజరుగదు. సింహగర్జనమువంటి ఘోరనాదమున కవసరము తటస్థించినది. దానివలననే మనపని నెఱవేఱఁగలదు. ప్రస్తుత మీయస్త్రప్రయోగమునకు సంబంధించిన ప్రభావమే యన్నింటికంటెను హెచ్చుగా నుపయోగించును.

ఇప్పటి యవసరములకుఁదగురీతి ననుసరించి మన పండితులు విభక్తులయి యొక్కొక్కపని తమ చేతికిఁ దీసుకొన్నట్లయిన నన్ని క్షేత్రముల యందును జక్కగ సఫలమగును. బ్రాహ్మణోచితములయిన నిత్యనియమములును సదాచారమును నిష్టదేవతారాధనాదులును బ్రాహ్మణులందఱికిని సర్వసాధారణముగా నిత్యకర్మములే యయి

యుండవలెను. ఇందులో దేనికిని లోపము కాఁగూడదు.

ఒకకొంద తీకార్యములను పాలించుటలో నుద్యతులైయుండవలెను.వీనినేతమప్రధానలక్ష్యములుగా నాలోచింపవలెను.కొందఱురాజనైతికమైన యాందోళనలో లెస్సగా ముందునకువచ్చి పాలుగైకొనవలెను. రాజనైతిక విషయములలోఁ దమంతటఁదాము దక్షులయి యుండవలెను. తీక్ష్ణదృష్టితో సన్నివయిపులను ధ్యానపూర్వకముగాఁ జూచుచుండవలెను. మనధార్మిక విషయములయెడఁగాని సామాజిక విషయములయెడఁగాని యనుచితమైన హస్తక్షేపము చేయునట్టి యేదేని రాజనైతికవ్యవస్థ యెక్కడనైనను దటస్థించిన పక్షమున వెంటనే మన యీ రాజనైతిక విభాగస్థు లాందోళనమును గలిగింపవలెను. అట్లు చేసినచో దొరతనమునందుఁ బూర్తిగా దాని పరిభావము వ్యాపించును.

మఱికొంద ఱొకసంఘముగా నుండవలెను. వారు శాసనసభల యెన్నికల సమయమున యోగ్యులయిన ప్రతినిధుల నెన్నికకొఱకు నిలువఁబెట్టి హెచ్చువోట్లు మనమునిలువఁబెట్టిన ప్రతినిధులకు లభించునట్లు ప్రయత్నించవలయును. అపు డట్టిశాసనసభలం దేదేనిశాసనము మనధర్మమునకు విరుద్ధమైనది ప్యాసుకాఁజాలదు

మఱికొంద ఱింకొకసంఘముగాఁ జేరవలెను. వారు నిష్కారణముగ బ్రాహ్మణుల కవమానముజరుగుచున్నపుడు దానిని నిర్మూలించుటకుఁదగిన యుపాయము చూడవలెను.

ఉపదేశకుల ద్వారమున ధర్మప్రచారము చేయుటలో బాగుగ సన్నద్ధు లయియుండవలెను. కాని యొకవేళ నీ బ్రాహ్మణసంమేళనము కూడ నీ విషయములో విశేషముగా ధ్యానము నుంచినచో వీరిసంఖ్యలోను గార్యక్షేత్రములోను నున్నతి కలుగఁగలదు.

మఱియు నన్నింటికంటెను విశేషముగా మహానుభావుల సంఘ మొకటి యిట్టిది యుండవలెను. ఆసంఘములో నాధ్యాత్మికశక్తి యోగబలము తపోబలము మంత్రశక్తి యనుష్ఠానముమొదలైనయాధ్యాత్మిక విషయములలో వ్యుత్పన్నులైనవారే యుండవలెను. ఆధ్యాత్మికశక్తిలేక యోగబలము మంత్రానుష్ఠానము మొదలగువానివల్లఁ గూడ మహా

త్ములు లోకములకుఁ జాలవఱకు సంస్కరణము సదృశ్య రూపముననే జేయఁగలరు. తపస్వులగు మహాత్ములప్పుడప్పుడు తమతపోబలము యోగబలము మొదలయిన వానివలన లోకమునకుఁ జేసిన చేయఁగల యుపకారమును బ్రాజ్ఞు లెఱుఁగుదురు.

ఈప్రకారముగా నవసరముల ననుసరించి మనము వేఱు వేఱు సంఘములను మనలో నుండియే స్థాపించుకొన్న తరువాత నవసరమున నెల్లకార్య క్షేత్రములలోను మనకుఁ బ్రవేశము కలుగుటవలన మనము చాలవఱకు ధర్మమునకును దేశమునకును నుపయోగము చేయుటకును మన గౌరవమును వృద్ధిపఱచుకొనుటకును సదా సమర్థులమగుదుము. తైత్తిరీయోపనిషత్తు దశమానువాకములోఁగూడ నీ విషయమున నిట్లు చెప్పఁబడినది. "అథ యది తే కర్మ విచికిత్సా వా వృత్తవిచికిత్సా వా స్యాత్, యే తత్ర బ్రాహ్మణాస్సంమర్శినః, యుక్తా ఆయుక్తాః అలూక్షా ధర్మకామాస్స్యుః, యథా తే తత్ర వర్తేరన్, తథా తత్ర వర్తేథాః" (ఒక వేళ నీకుఁ గర్మము విషయముననే గాని వృత్తము విషయముననే గాని సందేహము గలిగిన చో యుక్తులయినను నయుక్తులయినను నిస్పృహులయినను ధర్మకాములయినను సరియే విమర్శనశీలురగు బ్రాహ్మణు లేప్రకారముగా నందుఁ బ్రవర్తించెదరో యదేప్రకారముగా నీవుగూడ నందు (బ్రవర్తింపుము) ధర్మాచార్యులును విద్వాంసులును జేయు నేర్పాటులను శిరసావహించుచున్న మాకింక నొకటి రెండు విషయములను గుఱించి కొంచెము విన్నవింపవలసియున్నది.

ప్రస్తుతకాలమున మనచే హిందువులలో నస్పృశ్యులుగాఁబరిగణింపఁబడుచున్న వారివిషయమున నెట్లు వ్యవహరింపఁదగునన్న విషయమున గొప్ప యాందోళన జరుగుచున్నది. ఈ విషయమున మావిచారమిది; వారిని వారి కులధర్మమునం దుంచి వారు తమ వ్యవసాయములలో నున్నతులై తమజీవికను బాగుగానిర్వహించుకొను చుండుటకుఁ దగురీతిని సాహాయ్యము చేయవలెను. వారు తమ తమ పనులలో నిపుణులు కావలెను, ధర్మపరాయణులయి యుండవలెను. వారికి భగవద్భజన విషయమునఁ బ్రీతియుండవలెను. తులసీ రామాయణాది దేశ భాషా

పురాణ గ్రంథములు చదువు కొనుటకుఁ దగినంతగా విద్య వారికిఁ దప్పకుండ నేర్పవలెను. వారితో సహభోజనమువిషయమునను వారిని మందిరములోనికిఁ బ్రవేశింపఁజేయుటకును గొందఱు పట్టుపట్టుచున్నారు గాని యందువలన వారి క్షేమాత్రము నుపకారము కాఁజాలదు. అట్లు చేయఁ బూనుకొన్న యెడల సామాజిక విప్లవమే తప్ప మఱేమియుఁ గాదు. వారందఱును దమతమ వృత్తులందున్నతులై తమ యుపాసనాదులకు దేవమందిరములను నిర్మించుకొనుటకై కోరిన తగిన ధనసహాయమును మనముచేయవలయును. బ్రాహ్మణులు మొదలుకొనిచండాలురపర్యంతము ప్రతివారికిని సర్వమందిరములలోను బ్రవేశించుట కధికారము న్నదని తన్ను సనాతనధర్మావలంబునిగాఁ బ్రకటించుకొనుచున్న యొ కానొక సుప్రసిద్ధనాయకుఁ డీవ్యవస్థను బ్రకటించియున్నాఁడు. కాని యతఁడు మందిరములయొక్క-కాని యుపాసనావిధియొక్క-కాని యథార్థమహిమ నెఱుఁగఁడు.కనుకనే యతఁడుధర్మవిరుద్ధమయిన యీవ్యవస్థను సాధారణజనుల మెప్పును బడయుటకై యే చేసియుండును. కొన్ని మందిరములలో మూర్తిని సమీపించుటకును స్పృశించుటకును నిటువంటి సుప్రసిద్ధనాయకులకు సయితమధికారము లేనంతగాఁ గట్టుఁబాట్లిప్పటికినున్నవి. ఒకవేళ నట్టి సుప్రసిద్ధులయిన లీడరుమహాశయుల యుపదేశమువలనఁగాని పరిశ్రమవలనఁగాని చండాలురకు మందిరప్రవేశాధికార మీయఁబడినచో నుపాసనాతత్త్వ మెఱింగినయున్నతజాతులవారీమందిరములలోనికిఁ బోవుట మానుకొందురు. అప్పుడవి చండాలురకొఱకే "జిజర్వుడు" అయిపోవును. అతఁడుచేసిన వ్యవస్థను మనమే కాదు.విశుద్ధ సనాతనధర్మావలంబుఁడును నంగీకరింపఁజాలఁడుసరిగదా,మీఁదుమిక్కిలి యతని యిట్టివిచారములు చూచినచో మఱింతయసహ్యభావ మేర్పడును. మన దేవమందిరములు ప్రతివారును బ్రవేశింపఁదగిన నాటకశాలలును సినీమాలును గావు. ఇవి శుద్ధమయిన యుపాసన కేర్పడినవిగాని లీలాగృహములు గావని యందఱును దెలిసికొందురుగాక యని కోరుచున్నాము.

పూజ్యులగు విద్వద్బ్రాహ్మణ మహాశయులారా! మనమందఱము నాలస్యమును చపేక్షను నకర్మణ్యమును నవహేళనను విడిచిపెట్టి

ప్రస్తుతపు ధర్మయుద్ధములోఁ బాలుగొని మనయొక్కయు దేశముయొక్కయు గౌరవమును వృద్ధిపొందింపఁ బ్రార్థించెదము.

స్వస్తి న ఇన్ద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః,
స్వస్తి న స్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతి ర్దధాతు.
ఓం స్వస్తి నో బృహస్పతి ర్దధాతు.

బ్రాహ్మణ ప్రబోధము.

సీ॥ పృథుచక్రవర్తినిఁ విశ్వవిఖ్యాతుఁగా సల్పిన దీవిప్రశక్తిగాదె
యిక్కట్టులఁ జిక్కి నింద్రుఁడు సుఖికాఁగ సల్పిన దీవిప్రశక్తిగాదె
మృతులైనవారి జీవితులుగా నొనరింపఁ జాలిన దీవిప్రశక్తిగాదె
భగవంతుఁ డిజ్జగం బగచాట్లులేనట్లు సాకుట యీవిప్రశక్తిఁగాదె
తే॥ సప్తసాగరములఁ గ్రోలి సమ్మతమున మరల ధరణిపైఁ బాఱఁగ సరగ విడచి
నట్టి దీవిప్రశక్తి. మహాద్భుతంబులైన దీవిప్రశక్తి. గొండాడఁగలదె.
(శ్రీగర్గభాగవతము)

ఉ॥ బ్రహ్మముఖంబునందుఁ బ్రభవంబును బొంది మహాప్రపన్నులై
బ్రహ్మము బ్రహ్మవక్త్రమున బాధముగావిని లోకరక్షకై
బ్రహ్మసురార్చనాధ్యయన వైదిక కర్మము లాచరించు త
ద్బ్రాహ్మణమౌనిచంద్రుల సతంబు నుతింతు నితాంతభక్తితోన్.

మ॥ అరరే! కొందఱు హూణవాగ్విదులు యుక్తాయుక్తముల్ వీడి, ధ
ర్మరహస్యార్థ మెఱుంగలేక యల సామ్రాజ్యరక్షాసభ
స్వరజాతీయులతోడఁ గూడుకొని యన్యాయాజ్ఞలన్ జేయఁ బూ
నిరిగా బ్రాహ్మణులార! పట్టుదలతో నిర్మింపుఁడీ న్యాయముల్.

శా॥ లెం డో బ్రాహ్మణులార! మీరలిఁక నీలీలన్ మహానిద్రలో
నుండన్ జెల్లదు. వేగమేలుకొనుఁడీ యూరూరసంస్కర్తలే

యుండఁ జాగిరి. కన్నులఁ దెరువుఁడీ. యూఁకొట్టుఁడీ. చూడుఁడీ
దండిఁ జూపి యధర్మముఁ జదువుఁడీ. ధర్మంబు స్థాపింపుఁడీ.

సీ॥ వేదశాస్త్రోదిత విమల ధర్మంబులు కలహప్రదములని పలుకఁబడియె
వర్ణాశ్రమాచార భాసురకర్మముల్ క్రూరకర్మములని కూయఁబడియె
వేదశాస్త్రధుర విద్వత్సమూహంబు నప్రయోజకమంచు ననఁగఁబడియె
సభకెక్కఁ జాలని సాధ్వీలలామలు వంటలక్కలటంచు వాగఁబడిరి
తే॥ కులపుఁగట్టుబాట్లకు లొంగి చెలఁగుబుధులు పనికిమాలినవారని పలుకఁబడిరి
ధర్మశాస్త్రవిరోధులై ధరనుదిరుగు సంఘసంస్కారనామకజనులచేత.

సీ॥ ఐహికాముష్మికాహ్లాదంబునిడఁజాలు ధర్మంబు దివ్యరథంబుగాఁగ
వేదశాస్త్రోద్దండ విద్వాంసులెల్లరు రమణీయములగు నశ్వములుగాఁగ
యమనియమాసనాద్యష్టాంగ సంగత ధర్మగురువులు చోదకులుగాఁగ
బ్రాహ్మణక్షత్రియవైశ్యజఘన్యజుల్ శిష్టవరేణ్యులు సేనగాఁగ
వర్ణాశ్రమాచారపాలనతత్పర పార్థివుల్ వాహినీపతులుగాఁగ
వేదశాస్త్రపురాణవిహితార్థబోధక సద్వాణు లురుబాణములుగాఁగ
తే॥ ధర్మతత్త్వముదెల్పు వేదపురుషుండు జయజయధ్వనులొప్పంగ సకలదిశలఁ
గలయధర్మంబు ఖండింపఁ గాశినుండి తరలుచున్నాఁడు మ్రొక్కుఁడో సరసులార!

మ॥ మునివర్యుండు వసిష్ఠుఁడుం బరశురాముండుం గృపాచార్యుఁడుం
ధనురాచార్యుఁడు ద్రోణియుం ఘనుఁడు చాణక్యుండు శ్రీశంకరుం
డును నింకెందఱో బ్రాహ్మణుల్ దగినయట్లం వేఁచి ధర్మారులం
గని హింసింపరె! యూరకుండిరె యిటుల్ కాలంబు వ్యర్థంబుగాన్.

శా॥ రం డో పండితులార! కాశి నల దర్భాంగామహారాజు యో
గ్యుండౌ కాశిధరాధిపుండు జయపూరుర్వీశుఁడుం మైథిలే
శుండుం గొండవిభుండు లోనుగల రాజుల్ ధర్మయుద్ధంబునుం
జండప్రక్రియఁ జేయనెంచిరి చుమీ సాయంబు గావింపుఁడీ.

తే॥ బ్రాహ్మణుండైనవానికిఁ బరమ వేదశాస్త్ర విహితధర్మంబులఁ సతము శక్తి
కొలఁదిఁ బోధించుట విధియని తలపుఁడయ్య పలుపలుకులేల ? బ్రాహ్మణవర్యులార !

మ॥ అరరే! బాగురె! దోషదూషిత మహాహంకార హుంకార సం
కరసంస్కారవరేణ్యులిమ్మెయిని నిష్కాపట్యవేదోక్త ధ
ర్మరహస్యార్థధనంబు నెట్లొ కని బల్ మాయోక్తులం దొంగిలం
సరదారుల్ గఁ జెలంగి రొక్కపరిఁ గృష్ణా! చూడవే యాదెసన్.

ఇష్టవస్తు పరిత్యాగఫలము.

ఆ॥ ఇష్టవస్తువులను నిడువాఁడు విష్ణుండు. లోక మిష్టవస్తులోల మెపుడుఁ.
గాన యత్నపూర్వకముగఁ జాతుర్మాస్య వదలవలయు నిష్టవస్తువులను ౧౨౮

ఆ॥ కంచుకంచముం ద్యజించుటవలనను భూమిపాలుఁడగుచుఁ బుట్టఁగలఁడు.
రాగితళియఁ గుడువరాదు సదాగృహి. కందు హారి పరుఁడ ముందె తగదు. ౧౨౯

తే॥ బ్రహ్మభూయ మ్స్వమొందుఁ దప్పక పలాశపత్రములలోన భుజియించుపంచజనుఁడు.
పొందు జిల్లేడుదళములయందు మెసవు పురుషుఁ డుపమానరహితమా పూజ్యపదము

తే॥ మఱ్ఱియాకునఁ దినవాను గత్తినేస్తి మఱ్ఱియాకున శయనింప మతియుఁ గుఱ్ఱ!
పోలు నశ్వత్థపత్రిసంభోగ మెపుడు. నేకవారాన్న భుక్తి మహీశుఁడగును.

సీ॥ త్యక్తగోధూమాన్నుఁ డగు జనవల్లభుం డగు లవణత్యాగి యధికశుభగుఁ.
డశ్వాప్తి తండులత్యాగికి ఘటియించు. రసపరిత్యాగికి వసువు లెదుగు.
శాకపరిత్యాగి సహితదీర్ఘాయువౌ, ఫలపరిత్యాగి యగా బహుసుతుండు.
మధుపరిత్యాగికి మంచికను గ్గులు. వాసవత్యాగికి సబ్బు ముక్తి
పాలు పెరుగు వదల గోలోకవాసియగా. పెండివదలఁ బుట్టకుండు పెండి.
కనకముం ద్యజింపఁ గలితబలుఁడగుఁ. బాయసంబువదల బ్రహ్మయగును.

సీ॥ అలచందలనువీడ నగును ధనాఢ్యుండు. పెసలనువీడ నాఁ బీడితారి.
మిరియంబులనువీడ నరపాలకుండగు. శొంఠివీడిన నౌను సుకవివరుఁడు.
పంచదారనువీడఁ బ్రిదుపూజితుండగు. బెల్లంబువీడినఁ బెరుఁగు సిరులు
ఆజ్యంబువీడిన నగును మహాసుఖి. నూనెవీడ సురూపుఁడౌను నరుఁడు.
బూరెలనువీడ రెండవ మారుఁడగును. బూరణపుబూరెలనువీడఁ, బొందుసుఖము.
పూవులనువీడ జ్ఞానసంపూర్ణుఁడగును. దధిమునువీడ సతి వీడ కెలమినుండు.

సీ॥ కందులంద్యజియింప జ్ఞానవంతుండయి బలమును వీర్యంబు గలిగి వెలయు
మృగమాంసమునువీడ నిఁగ నాగకముచూడఁ డగు జ్ఞాని లావకత్యాగమునను
సౌకరసంత్యాగి సత్యలోకమువొందు. దాడిమత్యాగి యగాఁ దతవిభూతి.
రక్తవస్త్రిత్యాగి రాజవల్లభుఁడగుఁ. బట్టకూలత్యాగి పడయు దివము
త్యక్తగార్హస్థ్యుఁడగుచు బాహ్యాశ్రమమున శౌరి శయనించు నాల్గెల లీల సెడల
మాతృగర్భంబునందున మరలఁబుట్టఁ. డేమిగలదింక నుడువ మునీంద్ర! నీకు ౧౩౦

సీ॥ చణకమాషాన్నముల్ సంత్యక్తమైనచో జన్మరాహిత్యంబు సంఘటించుఁ.
జందనత్యాగంబు సల్పంగఁబడినచో గాంధర్వలోకంబు గాంచితీరుఁ.
గుంకుమపలోడి యఁంకృతి మానుచో వనవలోకితమా యమాలయంబు

చేటు నొకప్పుడుం జేత నంటకయున్న నగును యావజ్జీవ మతిధనాఢ్యుఁ
డన్నతసంత్యాగమున మోక్షమబ్బు యక్షకర్దమత్యాగి బ్రహ్మలోకంబునొందు.
రాజవల్లభుఁడగుఁ గేసరంబువీడ హరిపరుండినసమయంబునందుఁ బుత్రి!

ఆ॥ నల్లవలువ వీడఁ జెల్లునుపత మవశ్యమున వీడవలయు హరిపరుండ.
శ్యామలాంబరంబు సంద్రష్టమగుమీఁద సూర్యదర్శనమున శుద్ధిగలుగు ౫౩౨

క॥ పరమర్మంబును బ్రకటముపఱచుటచేఁ దక్షణంబ పాపముకలుగున్.
హరిశయనావసరంబునఁ బరనింద త్యజింపవలయుఁ బ్రజ యెటుగానన్

క॥ పరదూషణంబు పాపము పరదూషణవలనఁ గలుగు భయ మధికముగన్.
బరదూషణంబు దుఃఖము. పరదూషణకన్న నున్నె పాపము పుడమిన్. ౫౩౪

క॥ కేవలదూషణముననే కావలసినయంత పాతకము గల్గును గా
నీ వినినయట్టివానికి నావిధమైనట్టిపాప మబ్బదు తలఁపన్. ౫౩౫

తే॥ కేశసంస్కారసంత్యాగికిం దనూజ! తొలఁగుఁ దాపత్రయంబును దూరముగను
హరి పరుండఁగ నఖరోమధరుఁడై యైనఁ బ్రత్యహము గంగనాడినఫలమువొందు.

ఆ॥ ఎల్లవర్ణజనుల కెలమిఁ జాతుర్మాస్య యమ్యుపాస్యుఁడైన హరి ప్రసాద్యుఁ
డగును బంధముక్త మాహరినామంబు పలికి తలఁచుకొనియుఁ బ్రజ మునీంద్ర!”

వ॥ అనియిట్లు వక్కాణించుటయు నారదుండు ౫౩౬

—— వ్రతమహిమము. ——

ఆ॥ “విష్ణుదేవుమ్రోల విధినిషేధంబుల నెపుడుచేయవలెనొ కృపను జెపుమ
త్వద్వచోమృతంబు తద్దయుఁ ద్రావినం దృప్తిగా దదేమొ దేవ! నాకు” ౫౩౯

వ॥ అని వాకొచ్చుటయు వెండియు బ్రహ్మదేవుం డిట్లనియె ౫౪౦

ఆ॥ “కర్కసంక్రమమునఁ గమనీయజంబూఫలములచేత హరికి యమివరేణ్య!
యర్ఘ్యమీయవలయు నల్ల జంబూద్వీపసంజ్ఞ వానఁగాదె సంఘటించె ౫౪౧

శ్లో॥ మహాత్మసాభ్యంతరే మృత్యుర్యత్ర క్వాపి భవేన్మమ
తన్మయా వాసుదేవాయ స్వయ మాత్మా నివేదితః.

క॥ అను నీమంత్రముచెప్పుచు ఘనచాతుర్మాస్యమందు గ్రహియింపఁగనో
తనయా! విధియు నిషేధము జనార్దనునిమ్రోల జనము శ్రద్ధాయుతమై ౫౪౩

ఆ॥ విధియనంగ వేదవిధి. నిషేధంబన నియమ. మవ్విరెండు నీరజాక్షుఁ
డే తలంపఁ. గాన నెవ్విధముననైన సేవ్యుఁడతఁడు మానిసింహ! భక్తి ౫౪౪

సీ॥ సాధుజనవ్రాతసంరక్షణార్థమై కృపమైన తనమూర్తి కీర్తనమును
నసురసంహారణార్థ మవతరించెడి యాదిపూరుషుఁడగు శౌరి పూజనమును

ధర్మసంస్థాపన దక్షమైనటువంటి తదవతారంబుల ధ్యానములును
సప్టాంగసహితమై యతిభక్తిసహితమై కడుశ్లాఘ్యమౌ నమస్కారములును
సర్వమును నెవండు చక్రిసంప్రీతికై చేయువాఁడు ముక్తిఁజెందఁగలఁడు.
వాస్తవస్వరూపి వర్ణాశ్రమవిధికి మూర్తి విష్ణుమూర్తి మునివరేణ్య! ౧౪౧
ఉ। వ్రతమువలన హరిని వశుఁజేసికొనవలె వ్రతము శ్రద్ధఁ జేయవలెను మేన.
మేను తపముచేత మిక్కిలి శోధ్యంబు హరిపరున్నయట్టి యవసరమున” ౧౪౨
వ॥ అనియిట్లు వచించుటయుఁ గలహాభోజనుండు ౧౪౩
ఆ॥ “ఎద్ది వ్రతము? మఱియు నెద్దితపంబని వ్యవహరింపఁబడును వసుధలోన?
హరిపరుండ నెద్ది యాచరించిన మహాఫలముగలుగు? నాకుఁ దెలుపుమయ్య”
వ॥ అని యనుటయు నంబుజాసనుం డిట్లనియె ౧౪౪
ఆ॥ వ్రతమనంగ భక్తియుతమైన విష్ణువ్రతంబయగును జూమ్ము తాపసాగ్ర్య!
తపమనంగ నగును ధర్మవర్తిత్వంబు. కృచ్ఛ్రముఖరకృచ్ఛ్రకృత్యమేని. ౧౫౦
ఆ॥ వినుపచింతునీకు మును వ్రతమాహాత్మ్య మమరమానిసంచయాగ్రగణ్య!
అన్నివ్రతములకును నత్యుత్తమవ్రతంబగును బ్రహ్మచర్య. మడుగనేల. ౧౫౧
సీ॥ బ్రహ్మచర్యముకన్నఁ బరమోత్తమంబైన ధర్మసాధనమొండు ధరణిఁగలదె
బ్రహ్మచర్య ప్రభావముచేతనే కాదె యుగ్రమైనతపంబు నుర్విమనుట
బ్రహ్మచర్యమకదే పనులెల్ల నిర్విఘ్నముగ సమాప్తము్మఁజేయఁగఁ గలయది.
బహుఫలాఢ్యంబైన బ్రహ్మచర్యమకదే సత్తపంబునకెల్ల సారభూత.
మట్టిబ్రహ్మచర్య మనఘ! చాతుర్మాస్య నాచరింపఁబడిన నతివిశేష
మది మహావ్రతంబటం చనవరతంబు నెఱుఁగుమయ్య. చెప్ప నేమిగలదు.
క॥ మున్నూటఱువది దివసము లెన్నఁగ సంవత్సరమున కీదివసములం
దన్నారాయణు నొకదిన మున్నతి భజియించుటన్న నుత్తమ మరయుఁ ౧౫౩
తే॥ ఈసు కార్యముచే సెద నేను దేవ! యని యటు ల్సేయుచే వ్రతమందు రదియు
హరిపరుండినయాపుడైన నతివిశేష మదియె నారాయణము. ముక్తుఁడగు నొనర్ప
సీ॥ వీతిహోత్రమునందు వేల్చుట విప్రులయందు భక్తియు ధర్మమందు శ్రద్ధ
శుభమతి హరిభక్తి సుజనసంగమము సత్యవాదము దయాస్వాంతతయును
ఋజుభావమును సచ్చరిత్రము దాసక్తి మధురమౌ వాణి క్షమాదమములు
స్వాధ్యాయపాఠంబు చౌర్యంబులేమియు హింసావిదూరత హ్రీయుతతయు
మోహకోపలోభములను మనుత్వంబు నవలఁద్రోసియునికి యాగమోక్త
సత్క్రియాపరమగు జ్ఞానంబు మఱియుఁ గ్రహాస్త్రితమయి వెలయు నాత్మప్రవృత్తి

ఆ॥ ఈవ్రతంబులున్నయెడల జీవన్ముక్తుఁడగు నరుండు వాని నఘము లంట
వేకవారకృతమ యెపుడును ఫలియించు. హరిపరుండఁజేయ నధికఫలము.

క॥ వ్రతమెదియును లేకుండను క్షితిఁజాతుర్మాస్య మెవరిచే నీతముగన్
వితవారి ధర్మమని యానతియిచ్చిరి తత్త్వవిదులు నారద! వింటే. ౫౫౭

ఆ॥ సర్వవర్ణములకు సద్వ్రతచర్య మహాఫలంబు స్వల్పమయ్యు వత్స!
యంత కెచ్చుసుఖద మదియె చాతుర్మాస్య. నింతకన్నఁజెప్ప నేమికలదు ౫౫౮

క॥ సర్వత్రి చూడఁబడును సుపర్వమునీ! వ్రతులచేతఁ బంకజనాభుం
డుర్విం జాతుర్మాస్యను సర్వవిధంబులను వారి సాక యతించున్. ౫౫౯

సీ॥ తీర్థస్వరూపుండు ద్విజరూపుఁడును నయి జగతిఁ బవిత్రింబుసల్పు నెవఁడు
ఆగమమయుఁడును ననలమయుండునై ఘనకిల్బిషాటవు ల్గాల్చు నెవఁడు
ఎవ్వనికృపచేత నెక్కికూర్చుండు మోక్షమహీరుహంబుపై సజ్జనంబు
ఎవని సేవించిన భవసూర్యమూలమా తాపంబు గలుగదు ధరణియందు
అవిరాజు విష్ణు నజు షోడశోపచారములచేతఁ బూజనము విధింపు
మదెతపంబు మతియు హరిపరున్నపుడు మహాతపంబటందు రార్యజనులు

— ❖ తపోమహిమము. ❖ —

సీ॥ పంచయజ్ఞములాచరించుటయును నొక్కభంగితపంబయాఁ బ్రత్యహంబు
గృహికి స్వస్త్రితోడి ఋతుకాలగమనముం దపమని చెప్పంగఁదగినదగును.
అనవరతంబును వన్రతంబులాడమియును నొక్కతపమయా నుర్వియందు
సతత మహింసాదిసద్గుణంబులనెల్లఁ బాలించుటయును దపంబెయరయ.
ప్రత్యహంబుఁజేయు పంచాయతనపూజయును దపంబె కాని మునివరేణ్య!
అవి మహాతపంబులగును జాతుర్మాస్య నాచరింప ఫలము వర్గలంబు" ౫౬౧

వ॥ అని యిట్లు పలుకుటయు నమురముని ౫౬౨

కం॥ "పంచాయతనంబనుచు విరించీ! దేనికది సంజ్ఞ? కృప యధికముగా
నుంచి యెటులయ్యెనో? యది పూజించుట యెటో? విస్తరించి చెపుమీ నాకున్"

వ॥ అనవుడు బ్రహ్మయిట్లనియె. ౫౬౪

కం॥ "ప్రాతర్మధ్యాహ్నంబుల నోతనయా! రవిని రాత్రి యుడుపతి మధ్య
స్థాతలఁజేసి సవర్ణములైతనరెడి పూలతోడ నర్చింపవలెన్. ౫౬౫

ఆ॥ వహ్నికోణమందు ద్వైమాతురుని నిల్పి రక్తచందనసుమరాజిచేతఁ
బూజసేయువలయుఁ బుత్రి! చాతుర్మాస్యమున విశేషముగను బూజ్యుఁడతఁడు.

— • చందా దారులు • —

౧ శ్లిష్టా వెంకట కృష్ణయ్యగారు ప్లీడరు బెజవాడ.

౨ జంధ్యాల చిన సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, మునిసిపల్ హైస్కూల్ తెలుగు పండితులు నర్సారావుపేట.

3 అద్దేపల్లి వెంకటప్పయ్యగారు మర్చెంటు బెజవాడ.

౪ జంధ్యాల శివన్న శాస్త్రిగారు హిందీ పండిట్ గుడివాడ.

౫ మైలవరం కృష్ణమూర్తిగారు కంట్రాక్టరు యేలూరు.

౬ భాగవతుల యజ్ఞన్నావధానులుగారి కుమారుడు సూర్యనారాయణగారు కొల్లూరు.

౭ పూటుకూరు కో॥ వెంకటేశ్వర్లుగారు మర్చెంటు చీరాల.

౮ పాటిబండ్ల సూర్యనారాయణరావుగారు ప్లీడరు గుంటూరు.

౯ ఇంగువ వెంకట సీతారామయ్యగారు నెల్లూరు.

౧౦ పిల్లుట్ల లచ్చిరాజుగారు రివిన్యూ యినస్పెక్టరు ఏనుగుపాలెం.

౧౧ భువనగిరి కోదండపాణిగారు సబ్ రిజిష్ట్రారు దుగ్గిరాల.

౧౨ ఇంద్రకంటి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు కర్నూలు.

౧3 వెల్లాల శివరామ శాస్త్రిగారు అయ్యవారిపల్లె.

౧౪ చతుర్వేదుల నరసింహయ్యగారు. విప్రుల పల్యగ్రహారము.

౧౫ గడియారం వెంకట శివశాస్త్రిగారు సంగంజాగర్లమూడి.

౧౬ దివాకరుని కుటుంబశాస్త్రిగారు దుగ్గిరాల.

౧౭ గొల్లపూడి రామనాథయ్యగారు జిల్లాకోర్టు వకీలు వంగోలు.

౧౮ పెద్దిభట్ల కృష్ణమూర్తి గారు గుంటూరు.

౧౯ దెందుకూరు బ్రహ్మం దీక్షితులుగారు గుంటూరు.

౨౦ భువనగిరి బుచ్చిపరదేశి సోమయాజులుగారు సబ్ జడ్జి కోర్టు బెంచి క్లార్కు గుంటూరు.

౨౧ చాకరాజు రాజేశ్వరరావు దేశముఖుగారు దుండిగల్లు.

౨౨ నరసింహారావుగారు పట్వారి బొంతపల్లి.

౨3 చీదు నరసింహారెడ్డిగారు కంట్రాక్టరు తూపరాను.

౨౪ మొలుగు రామయ్యగారు మసీదుపల్లె.

౨౫ తడిసిన గోపాలరెడ్డిదేశాయిగారు, దొంతి.

౨౬ తాండ్ర నరసింహారెడ్డి దేశముఖుగారు నుచ్చాలు.

౨౭ నరసింహారావుగారు గొవులపల్లె.
౨౮ వకీలు శంకరరావుగారు మాచాయపేట.
౨౯ సరావు కిషన్ రావు దేశముఖుగారు, అనంతవరం.
౩౦ ముదిగొండ లింగయ్య శాస్త్రిగారు సికింద్రాబాదు
౩౧ చతుర్వేదుల ధర్మారావుగారు అకౌంటెంట్ పోలీసు డైరెక్టర్ జనరల్ ఆఫీసు హైదరాబాదు.
౩౨ వి. రంగధామ నాయుడుగారు ఇంజనీయరు హైదరాబాదు.
౩౩ సంగమేశ్వరరావుగారు పుష్పగిరిపీఠపక్షపు ముద్రకర్త, నాదరగుల్,
౩౪ గోవిందరాజు మాధవరావుగారు, నగదు కార్ఖానా, సిద్దిపేట.
౩౫ అడ్లూరి రఘురామయ్యగారు, ఇల్లింద
౩౬ చివుకుల వెంకటశాస్త్రిగారు, ఒంగోలు.
౩౭ వ్యాకరణం వెంకటేశ్వరావధానిగారు, తాళ్ళూరు.
౩౮ మంచికంటి వెంకటరామయ్యగారు కంట్రాక్టరు, నర్సారావుపేట.
౩౯ వేలేటి రాఘవశాస్త్రిగారు, మిడిల్ స్కూల్ టీచరు, హైదరాబాదు.
౪౦ లంకా సుందరరామశాస్త్రిగారు, అంబాపురం.
౪౧ కొండా భోగిభూషణరావుగారు, చినకొండ్రుపాడు.
౪౨ గొడుగుల సుబ్బయ్యగారు, కొప్పర్తి.
౪౩ గుంటుపల్లి పేరయ్యగారు, కరణం, చెన్నుపల్లెగ్రహారం
౪౪ మారేపల్లి పిచ్చయ్యగారు, సెక్రెటరి, వసిష్ఠ వేదాధ్యయన పాఠశాల, అమరావతి.
౪౫ జింకా సుబ్బారావుగారు, వకీలు, గురిజాల.
౪౬ తాడేపల్లి వెంకటప్పయ్యశాస్త్రిగారు, చందోలు.
౪౭ లంకా గోపాలకృష్ణశాస్త్రిగారు, పల్నాడు భక్తసమాజకార్యదర్శి
౪౮ ఎల్లేపెద్ది సాంబశివశాస్త్రిగారు, జిల్లాకోర్టువకీలు, గుంటూరు.
౪౯ లంకా వెంకటనారాయణగారు, పందిరిపాలెం.
౫౦ శ్రీగిరిరాజు రాఘవయ్యగారు, గుండ్లపల్లి.
౫౧ దండెంరాజు లక్ష్మీనరసింహంగారు, పిడుగురాళ్ళ.
౫౨ నడింపల్లి జగన్నాధరావుగారు, ప్లీడరు, నర్సారావుపేట.
౫౩ తాడేపల్లి సంపూర్ణలక్ష్మీనారాయణగారు, ప్లీడరు, నర్సారావుపేట.

౯ గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసబిన్‌స్పెక్టరు, ప్రత్తిపాడు
౧౦ చిక్కరాజు మట్టుపల్లిరావుగారు, చెలకుర్తి.
౧౧ నారాయణరావుగారు, దాతారుపల్లి
౧౨ రంగరాజు గోపాలకిషన్‌రావు దేశముఖుగారు-షాపురం
౧౩ జాలూరి వెంకటరత్నంపంతులుగారు, గుంటూరు
౧౪ భాస్కరరాయుని వెంకట రామయ్యగారు, వంగపల్లి
౧౫ బుడంపాటి సుబ్బయ్యగారు, మర్చంట్, కాకనాడ
౧౬ బేలూరి రామన్నగుప్తగారు, సదాశివునిపేట
౧౭ రాచూరి సుబ్బయ్యగారు - శ్రీ శ్రీ విరూపాక్షసంస్థాన ప్రధానమంత్రి
౧౮ ఘంటంభట్లగారి వెంకటభుజంగముగారు - ముసలాపురం
౧౯ దండు గుండేరావుగారు, కరణము - ముసలాపురం
౨౦ తిగుళ్ళ కృష్ణారెడ్డిగారు. పటేలు - ముసలాపురం
౨౧ కప్పగంతు సుబ్బారావుగారు - పోలీసుసబిన్‌స్పెక్టరు - కొమ్మాలపాడు.
౨౨ రంగావజ్ఝల రంగయ్యగారు, నర్సారావుపేట
౨౩ మండ చినవెంకయ్యగారు, దండమూడి.
౨౪ శ్యామాపంతుల గోపాలరావుగారు - హైదరాబాద్.
౨౫ తిరుమలనల్లాన్ చక్రవర్తి వరదాచార్యుల అయ్యవార్లంగారు. శాతాపురం.
౨౬ కన్నయ్యగారిసంగయ్యగారు-ముసలాపురం
౨౭ చక్కిలం పాపయ్యగారు-ముసలాపురం
౨౮ తాళవెలిమ లింగన్న మొకద్దంగారు-గడిపెద్దాపురం
౨౯ కిషన్‌రావు దేశపాండ్యాగారు తాళ్లపల్లి
౩౦ వెంకటరాజయ్య, మక్తేదారుగారు - సీతారాంపురం
౩౧ సుబ్బారెడ్డి దేశముఖుగారు, క్షీరసాగరం.
౩౨ కుంటపల్లి రామారావుగారు, సంగెం
౩౩ చివుకుల శ్రీరామశర్మగారు- నాగులుప్పలపాడు
౩౪ రాయమారి బండేరావుగారు, అయినాపురం.
౩౫ గజవాడ వెంకటాచార్యులుగారు, అల్లాదుర్గము
౩౬ కిరాల రామచంద్రయ్యగారు, మముదాపురము
౩౭ లక్ష్మీనారాయణ గౌడు సెట్టిగారు, అందోలు
౩౮ కొండంభట్లగారి వెంకన్న గారు. గుమ్మడిదల
౩౯ లింగాల సీతారామరెడ్డి బంగారెడ్డి దేశముఖుగార్లు-నారాయణపురం
౪౦ చెన్నూరి నరసింహారావు దేశపాండ్యాగారు-ఇదవీడు.
౪౧ కందాళం కేశవాచార్యులుగారు-కిచ్చన్నపల్లె.
౪౨ కుంటపల్లి అమృతరావుగారు-సంగెం.
౪౩ మొసలి పాపిరెడ్డి మొకద్దంగారు-కొమ్మపల్లె.
౪౪ మాణిక్యంగారి బాలచంద్రయ్యగారు-హైదరాబాద.
౪౫ ఓరులపల్లి కృష్ణారెడ్డిగారు, కేశవాపురము.

అభినవ సరస్వతి

సంపాదకుఁడు - నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొకమాసపత్రిక ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును బ్రకటింపఁబడును. చందా సం॥ 1 కి రు 3—0—0

ఈ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

1	కరిణీకోద్ధారిణి [పూర వీరభద్రకవి]	...	0	4	0
2	వాసంతికాపరిణయ నాటకము	...	0	4	0
3	కంసవధ నాటకము	...	0	8	0
4	చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)		0	4	0
5	విరూపాక్షపీఠగురుపరంపర	...	0	2	0
6	నీతిగీతులు (సుమతిశతకమునకు సంస్కృతము)	...	0	2	0
7	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		0	2	0
8	విగ్రహారాధన ఖండనఖండనము	...	0	4	0
9	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము (పత్రికాధిపతి)	...	0	4	0
10	సంగదోషము	...	0	3	0
11	అస్పృశ్యతానివారణ ఖండనము (మల్లాది రామకృష్ణచయనులుగారు)		0	8	0
12	వత్సలనీతిశతకము	...	0	1	0
13	నర్సారావుపేట శతావధానము (తిరుపతివెంకటీయము)		0	3	0
14	పశ్యశబ్దవిచారము	...	0	2	0
15	పురశ్చరణము	...	0	2	0
16	శంతనురాజచరిత్ర	...	0	14	0
17	వర్ణవ్యవస్థ	...	0	4	0
18	స్వర్ణకారవ్యవహారము	...	1	8	0
19	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము	...	0	10	0
20	అభినవశాకుంతల నాటకము	...	0	8	0
21	సూతసంహిత-ఆంధ్రము	...	2	0	0
22	స్కాందమహాపురాణాంతర్గతనాగరఖండము (౧ సంపుటము)		1	0	0
23	డిటో నాగరఖండము (౨ సంపుటము)		1	8	0
24	డిటో నాగరఖండము (3 సంపుటము)		1	8	0
25	భారతీయప్రబోధము (పిసుపాటి చిదంబరశాస్త్రి)		0	4	0
26	ధర్మనిర్ణయము.		0	4	0
27	భారతకథాతత్త్వనిర్ణయము(మల్లాదిరామకృష్ణవిద్వచ్ఛయనులుగారు)		0	4	0

అభినవసరస్వతీకార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్ళపోస్టు,
గుంటూరు-జిల్లా.